## సరదా పజిల్–2 ఫలితాలు

### ‘జ్యోతి’ జనవరి సంచికలో ఇచ్చిన సరదా పజిల్–2 ఫలితాలు ఈ విధంగా వున్నాయి.

1. “పేదని చూస్తే జాలేస్తుంది...” అన్నదానికి “ఎన్.టి.రామారావు”కు అత్యధిక సంఖ్యలో 68.75 శాతం, రాజీవ్ గాంధికి 18.75, చంద్రబాబు నాయిడుకు 12.5 శాతం ఎంట్రీలు వచ్చాయి.
2. వి.పి.సింగ్‌కు 68.75 శాతం, చెన్నారెడ్డికి 31.25 శాతం ఎంట్రీలు లభించాయి. ముద్రగడ పద్మనాభంకు ఒక్కటంటే ఒక్కటి కూడా లభించలేదు.
3. ఎన్.టి.రామారావుకు అత్యధిక సంఖ్యలో 75 శాతం, రాజీవ్ గాంధి చెన్నారెడ్డిలకు చెరిసగం 12.5 శాతం చొప్పున ఓట్లు లభించాయి.
4. ‘దేశం పార్టీ నాయకత్వానికి వీరు అర్హులు’ అనే స్టేట్‌మెంట్‌కు ఎన్.టి.రామారావుకు 43.75 శాతం, దగ్గుబాటి వెంకటేశ్వర రావుకు 31.25 శాతం, చంద్రబాబు నాయిడుకు 18.75 శాతం ఓట్లు లభించాయి.
5. వార్తా పత్రికలు పార్టీల వారిగా తయారయ్యాయని 62.5 శాతం ఎంట్రీలు పేర్కొంటుండగా, కుల వారీగా వున్నాయని 18.75 శాతం మంది, నిష్పక్షపాతంగా వున్నాయని మరో 18.75 శాతం మంది పాఠకులు పేర్కొన్నారు. చిత్రమేమిటంటే ఈ అత్యధిక సమాధానాలతో ఏకీభవించిన ఎంట్రీ ఒక్కటి కూడా రాలేదు (జనవరి 22 వరకు) అందువల్ల బహుమతి మొత్తాన్ని ఈ నెల ఎవరికీ పంపడంలేదు.



శ్రీసుభా



# సారీ ఫర్ ది ఇంటరప్షన్!

నేను అనవసరపు పన్లు ఎక్కువగా చేస్తుంటానని నా స్నేహితులు అంటూంటారు. అవును, ప్రతీవిషయాన్నీ నెత్తిన వేసుకోవడం, మోయలేనని తెలిసీ బరువును తలకెత్తుకోవడం నాకో శాపం అని నేను అనుకుంటూ వుంటాను. నామాట పెళుసు అని అనే స్నేహితులూ నాకు తెలుసు. పెట్టే చీవాట్లేమన్నా వుంటే అవి పళ్ళెంలో పెట్టి ఆ మనిషికి సగౌరవంగా అందించకుండా మొహానికి తగిలేటట్టు చేసి, ఆపైనే తేలికపడి తెరవెనక్కి తప్పుకోవడం నాకు అలవాటు!

ఎవరైనా బడ్డింగ్ రైటర్స్ ఘాటైన కథ వ్రాసి దానికి అనవసరపు నగిషీలుగా, సెక్సునీ, ఆపైన హింసనూ జొప్పించి, చదవండని నా మొహాన కొడితే నాలుగు పేజీలు చదివి, పెదవి చప్పరించి ఇది కథకాదే అని విసుక్కుంటాను. పార్ట్ సైట్‌తో కథ వ్రాసి పాఠకుల్ని అంధుల్నిచేసేచర్యఅమానుషం అంటాను!

సరే- మంచి కథలు మాత్రమే వ్రాయాలని - దేశోన్నతికి కంకణం కట్టుకున్న చందాన, ఆపైన మడికట్టుకుని నేనెన్ని గొప్ప కథలు వ్రాశానో నా కయితే తెలియదు గాని - ఇక ముందు మాత్రం మంత్రకథలూ, 'చిత్తు' కదలూ వ్రాయకూడదని ఓ నిర్ణయానికైతే వచ్చాను. అంతటితో కాగితానికీ కలానికీ విడాకుల మహోత్సవం ఒకటి ఏర్పాటు చేసి జీవితం తాలూకు వ్యాపకాల్లో పడాలనుకున్నాను. కానీ తోటి రచయితలూ, దగ్గర స్నేహితులూ కలిసి హఠాత్తుగా నాకు ఓ సన్మాన సభ ఏర్పాటు చేశారు. నిన్నటి నా కథలూ, వాటి గొప్పతనాన్ని చిలవలు పలవలుగా వర్ణించి నన్ను ఆకాశం ఎక్కించే ప్రయత్నంలో విఫలమయి, నాకాళ్ళు మాత్రం నేల మీద ఆనకుండా చేశారు. నాపాత కథలు అత్యవసరంగా ఒక సంపుటిగా తీసుకురావాలనీ, అవి- ఎడారిలో గొంతు తడి ఆరిపోయిన మానవుడికి ఒయాసిస్సులుగా, ఆశలుడిగి చీకటిలో తడుముకుంటూ పోతున్న వ్యక్తికి విద్యుల్లత కాంతిలాగా నాపాఠకులకు నాకథలు విందులన్నారు. కథా సంపుటి తయారవడానికి పడే ముందటి పురిటి నొప్పులన్నీ నాతో పాటు వాళ్ళూ పడతామన్నారు.. నేను మౌనంగా వుండి, మింగుడు పడని ఆలోచనలు గొంతును పట్టుకుంటూంటే, "హమ్మయ్య నిన్ను ఒప్పించగల్గాం" అంటూ ముక్త కంఠాలతో నేననని నా మాట వాళ్ళు అనేసి నన్ను వాళ్ల చేతులతో ఎత్తి కుదేశారు... కాఫీ వంకన నన్ను లోపలకు పిల్చి మా ఆవిడ అరుణ, మీ చెల్లెలు సంపూర్ణకి పెళ్లీడువచ్చింది. ముందు ఆమె సంగతి చూడండి. నా ఉద్దేశంలో మీకథలు యింట్లో వుండి, మరో రెండేళ్లు మీద వేసుకున్నా ఏంకాదు. పాత బంగారంలాగా పాతిపెట్టిన సారాసీసాల్లాగా కదలు కూడా. పాత బడ్డకొద్దీ రాటుదేలుతాయని మానాన్నగారు అనేవారు అంటూ నేను నొచ్చుకోవడానికి అవకాశంలేని సలహా..



## మీకు తెలుసా ?

ప్రపంచమంతటిలో చిన్న గడియారం స్విట్జర్లాండులో తయారు చేయబడినది. దాని వెడల్పు 3 / 16 అంగుళాలు.

ఒకటి యిచ్చింది! అయినా ఆ క్షణంలో నాకు మా సంపూర్ణకంటే నా కథా కన్యలే ముఖ్యంగా కన్పించారు!!

* * *

పుస్తకం ఏరకంగా అచ్చువ్వాలి, అక్షరాలు ఏ టైపువి వాడాలి, కవరు పేజీ ఆఫ్‌సెట్‌లో ముద్రించాలా లేక సాదాసీదాగా చేస్తే చాలా అన్నది మొదటి ఆలోచన అయితే పుస్తకానికి ముందుమాట ఎవరిచేత వ్రాయించాలన్నది యింకో సమస్య అయ్యింది. తెలుగు కథ మీద అధికారం వున్న చేయి తిరిగిన రచయితలు దేశంలో చాలామంది వున్నా - నాకథలకు ముందుమాట వ్రాయడం కోసం ముందు కొచ్చే ఆత్మీయులెవరన్న విషయం దగ్గర నేను కొంచెం తటపటాయించవల్సి వచ్చింది. నన్ను కథకుడిగా పరిచయం చేసినవాళ్ళు, నా కథంటే యిలా వుండాలి అని నిర్వచనం చెప్పి, ఆపైన నాచెయ్యి పుచ్చుకుని నడిపించిన వాళ్ళు సమయానికి అందుబాటులో లేకుండా పోయారు.


"అసలు గొప్ప పుస్తకాలకు ముందుమాటలు, వెనకమాటలూ పెద్ద అవరోధం తెలుసా? నీరచనల్ని, నువ్వే ఉద్దేశంతో వ్రాస్తే నీకు కితాబులు యివ్వకపోతే నొచ్చుకుంటావని దాంట్లో లేనివీ, వున్నవి కలబోసి కొత్తరుచులు చూపించపోయి పుస్తకాన్ని కాలకూట విషతుల్యంగా మార్చే ప్రక్రియ కూడా జరగదని హామీ యివ్వలేం! పైగా ముందుమాట వ్రాసే వాళ్లకి కాస్తంత అహంకూడా అప్పుడు తోడైతే నిన్ను ముందు పెట్టుకుని వాళ్ల సమకాలికుల్ని ఏకి పారేస్తారు. దాంతో నీ పుస్తకాన్ని విమర్శకులు ఏకిపారేస్తే." నారాయణరావు ధర్మ సంశయం వెలిబుచ్చారు.

"పోనీ నాన్‌కాంట్రవర్షియల్ ఫిగర్ చేత ముందుమాట వ్రాయిస్తే పోలా" అన్నాడు రాజు.

ఇలా వారం కొట్టు మిట్లాడిన తర్వాత ముందుమాటకి మంగళ హారతి పాడేద్దమనే నిర్ణయానికి వచ్చాను. అంతటితో సగం యిబ్బందులు తప్పాయి. అయితే - వెంటనే మరో సరికొత్త యిబ్బంది - నేను ఊహించంది, నా ఆలోచనలకు అందందీ రాజేంద్ర నాముందు పెట్టాడు.

ఏ వస్తువుకయినా ప్రచారం అవసరం కాబట్టి, సరుకు అమ్మకాల్లో ముందు వుండాలంటే, సరుకు నాణ్యత కన్నా - సరుకు గురించిన అరుపులే ప్రముఖ పాత్ర వహిస్తాయి కాబట్టి - నా కథా సంపుటికి ఏ హడావిడీ లేకుండా మార్కెట్‌లోకి వదలడం తప్పు అన్నాడు. నెలకు యిన్ని సినిమాలనీ, వారానికో మిడినైట్ పిక్చరని టీ.వి వాళ్ళూ, రాబోయే మహాకొత్త పుస్తకంలో మొదటి పేజీలోనూ, ఆఖరి పేజీలోనూ రెండు తాయిలాలు పెట్టామనీ, అవి ముందుగా పోల్చుకోగల్గిన పాఠకులకు, రచయిత ఆటోగ్రాఫ్ జతకలిపిన మేలురకం ప్రతిని బహుమతిగా యిస్తామని ప్రచురణ కర్తలూ చెవినిల్లు కట్టుకుని పోరుతున్న ఈ రోజుల్లో మనం కూడా పుస్తకావిష్కరణ సభ అంటూ ఒకటి ఏర్పాటు చేయాలన్నాడు. ఒక ఆవిష్కర్తనీ, యిద్దరు ఉపన్యాసకుల్నీ పిలిచి పుస్తకానికి పండగ చేద్దామన్నాడు.

అప్పటికే ఆడపిల్ల పెళ్లి ఖర్చుని మించి శరవేగంతో దూసుకుపోతున్న పుస్తకం ఖర్చుకి నేను డీలా అవుతూనే వున్నాను. కనబడ్డ ఆత్మీయుల దగ్గర అప్పుజేయడం, ఆఫీసులో లోనులు



తీయడం జరగనే జరిగింది. అయినా ఎక్కడవని అక్కడే వుంది. పైగా ఆవిష్కరణ మహోత్సవం అంటే మాటలు కాదు. అతిథుల్ని అందునా తోటి రచయితల్ని కవుల్ని వాళ్ల తాహతుకు తగ్గట్టు గౌరవించాల్సివుంటుంది.

"ఎక్కడ తేలతానో ఏమో భయంగా వుంది" అన్నాను, ఓ రాత్రివేళ పక్కనే పడుకుని కదులుతున్న అరుణతో, "ఏమిటండీ పలవరింతలు. ఆపుస్తకం అచ్చువని మొదలు పెట్టినప్పటి నుంచి మిమ్మల్ని చూస్తున్నాను. ఇప్పటికే మనిషి సగం అయ్యారు".

నేను మాట్లాడ లేదు.

" మాతాతయ్య యాగాలూ, యజ్ఞాలూ చేశాడు. అయినా పిడుగులా అన్ని పనులు చేసుకు పోయేవాడు. నాకు తెలియక అడుగుతాను. ఈ రోజుల్లో కథలపుస్తకాలు కొని దాచుకునేదెవరండీ.. గిరాకీ అంతా నవలలకే వుంది.

నాకు నవ్వొచ్చింది. మా ఆవిడ ఈ సలహా ఓ నెల ముందు ఇచ్చి వుండవల్సింది అనుకున్నాను. మాటమారుస్తూ అన్నాను, "మనవాళ్లు పుస్తకావిష్కరణ చేసి తీరాలంటున్నారు. నాకేం తోచకుండా వుంది. ఇప్పటికే నాలుగువేలయ్యింది."

"అయితే"

" ఇంకో మూడువేలు దాకా పోకొచ్చు. ఖర్చు.."

అరుణ అంది నవ్వేనవ్వు "మిమ్మల్ని ఇరవై ఏళ్లబట్టీ చూస్తున్నాను. మీరేమిటో, మీ నైజం ఏమిటో నాకు తెలియంది కాదుగా..

ఏ ఆలోచనైనా పని మొదలు పెట్టే ముందే వుండాలి. కానీ మీరు దానికి బద్ధవిరోధులాయే! కానివ్వండి.. నామెళ్ళో కాసిగాయగుళ్ళూ, ముత్యాలదండా వున్నాయి. అల్మైరాలో వెండికంచం, మరచెంబూ వున్నాయి. ఇవి నామెళ్లోనూ, అవి నాలుగైదు ఏళ్లుగా అదే చోటులో కాళ్లు కట్టి పడేసినట్టు కదలకుండా పడివున్నాయి -పాపం! వాటిని నెలా రెండు నెలలపాటు ఆ ఆనంద్‌లాల్ సోహన్‌లాల్ గారి షాపులో తాకట్టుగా వెళ్ళి తాత్కాలిక ఆనందాన్ని పొంది రానివ్వండి. పుస్తకాల అమ్మకం జరిగిన తర్వాత్,మీ ఎరియర్స్‌తోనే వాటిని తిరిగి ఇంటికి పిల్పించుకుందాం" అంటూ పెద్దగా ఆవలించి, ఆ ఆవలింత పూర్తికాకుండానే 'నిద్రపొండి' అనే మాటను జతచేసి ముందుగా తనాపనికి సిద్ధమవుతూన్న దానిలా పక్కకి వత్తిగిల్లింది.

అప్పుడు ఆ చీకట్లో నాకు - అరుణ నేనంత వరకూ సృష్టించని పాత్ర తాలూకు గుణగణాలు దాచుకున్న మనిషిలా కన్పించింది. నిత్య జీవితంలో కొందరు మనుషులు అసాధారణ కృత్యాల్ని కూడా ఏ గుండెలూ బాదుకోకుండా, గంభీరపడిపోకుండా అవలీలగా చేసేస్తూ వుంటారు, కాబోలు! కదలు వ్రాయడం అలవాటయినప్పట్టి నుంచి బరువయిన పాత్రలు సృష్టించీ - వాళ్లకోసం మరీ బరువయిన సంభాషణలూ, సన్నివేశాలు పేర్చడంతో, వచ్చే యిబ్బందే యిదేమో! దూరదృష్టి మీద మోజు పెరిగి, దూరపు కొండలే అందంగా కన్పిస్తూ వుంటాయి. నేను నెలగా సాలె గూడులో చిక్కుకుని కిందామీదా అవుతూంటే, అరుణ అరక్షణంలో నా మార్గాన్ని సుగమం చేయడంతో నాకు ఆశ్చర్యం, ఆనందం రెండూ కల్గాయి.

అప్పుడే నా కన్పించింది. నాతో కాపురం చేస్తూ, సుఖాలకన్నా కష్టాలే ఎక్కువగా భరించింది - ఏ బలహీన క్షణాల్లో కూడా మాటనీ మనసునీ కూడా వికృతం చేసుకోంది. నవ్వులో నాణ్యతనీ, మనసులో మంచి తనాన్ని

సమపాళ్లలో రంగరించి, యింటిని మినీ స్వర్గంగా కాపాడు కొస్తున్న అరుణకు - నా కథా సంపుటిని అంకితం యివ్వడం సముచితం అని!!

నేనూ, నారాయణగారూ, రాజా, రాజేంద్ర ఒకటికి పదిసార్లు ఆలోచించి, ఆఖరికి పుస్తకావిష్కరణకు ఒకనాటి నా గురువూ, తెలుగు కథకు ఆదిగురువూ అయిన వినయమూర్తి గారిని పిలవాలని నిశ్చయించుకున్నాం. నిజమే ఈ వేళ రోజున వినయమూర్తిగారు తెలుగు కథ గురించీ, నవల గురించీ ఏకబిగిని మాట్లాడగలిగే సత్తావున్న వ్యక్తి.. ఆనాటి వీరేశలింగం గారి మీదనుంచి, చిలకమర్తివారిని పలకరిస్తూ, శ్రీపాద వారిని దాటి, చలాన్నీ బుచ్చిబాబునీ బుజ్జగించి, కొడవటిగంటిని కొడవలిగంటి అంటూ ఎవరి రచనలపైనైనా ఎప్పుడో ఉపాసన పట్టినట్టు మాట్లాడ గలరు. తెలుగు కద మీద అథారిటీతో విదేశాలకు వెళ్లి విదేశగాలితో పొల్యూట్ అయిన తెలుగు వాళ్ల మెదడులో తెలుగు కథల బీజాలు వెదజల్లిన ధీశాలి! 'వచనా మాత్యుడు', 'పద్రబ్రహ్మ'. 'కథా మాంధాత' బిరుదులు పొందిన స్నేహశీలి.

* * *


నేను వెళ్లేసరికి వినయమూర్తిగారు అంతదూరంనుంచే నన్ను చూసి, లేచినంత పనిచేసి, ఆపైన ఆ చర్యకు స్వస్తి చెప్పి నాకో కుర్చీ చూపించారు.

నేను వారి ఆరోగ్యం గురించీ, వారి శ్రీమతి గారికి సోకిన షుగర్ వ్యాధి గురించీ, ఎమ్సెట్ పరీక్షలో అపజయం పాలైన సుకుమార రత్నం గురించీ, వారి సోఫాసెట్ గురించీ మాట్లాడాను. ఆయనగారు కూడా వే చెప్పిన విషయాలన్నీ సావధానంగా విని, నా పాతకథల్ని గుర్తున్నట్టుగానే మాట్లాడి, 'ఫలానాకథ మనం వేశాం చూడు' అంటూ అన్నీ నాచేత చెప్పించి, తను మధ్యలో అందుకుంటూ, ఆపైన అలాంటి నా కథలకోసమే తెలుగువాళ్ళు మొహంవాచి వున్నారని నన్ను వుచ్చేసి తనని అమెరికాలో తెలుగువాళ్ళు ఆదరించిన వైనం, తనొద్దంటున్నా వాళ్లు యిచ్చిన బిరుదుల గురించి చెప్పి ముక్తాయింపుగా కాఫీతో నోటికి విశ్రాంతి యిచ్చారు.

"నువ్వు బాగా వ్రాస్తావయ్యా.. నీ కథలు ఇంగ్లీషులోకి రావాలి, ఇప్పటికే ఆలస్యం అయ్యింది" అన్నారు.

**మీకు తెలుసా ?**

జింకల మీద ముసురుతూ ఉండు బాట్ ఫ్లై అను జాతి ఈగ గంటకు 818 మైళ్ళ వేగముతో ఎగుర గలదు. ప్రపంచములోని జీవకోటిలో మిక్కిలి వేగముగా ప్రయాణించు ప్రాణి ఇదియే.




నానోరు ఊరుకోలేదు. "ఆపని మీలాంటి వాళ్లేచేయాలి" అన్నాను. ఆ తరువాత నేను వచ్చిన సంగతి చెప్పాను. ఆయన ఆహా, అలానా, బావుంది, చాలాబావుంది లాంటి విశేషణాల మధ్య వూగిసలాడారు. ఇంతలో ఏమనుకున్నారో, "పుస్తకం ఎవరికైనా అంకితం యిస్తున్నావా" అని చటుక్కున్న నన్ను ప్రశ్నించి, నేను సమాధానం చెప్పకుండానే ప్రస్తుతం తెలుగుదేశంలో యువరచయితలు, పెద్దరచయితల్ని ఎలా గౌరవించాల్సి వుందో, పెద్దరచయితలూ,కవులూ చిన్నవాళ్లను ఎలాపైకి తీసుకురావాలో, లైమ్‌లైట్ లోకి రావాలనీ మనుషులు ఎలా ప్రవర్తిస్తున్నారో, బ్రతకాలంటే ఫ్లాట్స్ అల్లడంతో పాటు సర్కిల్‌ని ఎలాపెంచుకోవాలో చెప్పారు. ఈనాటి రచయితలు

ధనకాంక్షకన్నా కీర్తి కాంతకు పెద్దపీట వేస్తున్నారనీ, ఇది దేశంలో ఈనాటి 'ఫినామినా' అంటూ మాట్లాడి కాసేపుఆగి పుస్తకాల రేక్ దగ్గరకు వెళ్లి, తచ్చాడి, తిరిగివస్తూ, "నీలాంటి రచయిత వ్రాసి స్వయంగా అచ్చువేసిన పుస్తకాన్ని అంకితం తీసుకోవడంకన్నా నాకువేరే ఆనందం ఏముంటుంది? ప్రతి అల్లాటప్పా పుస్తకాలకూ ముందుమాట వ్రాయడం ఎంత అవివేకమో, చిల్లర పుస్తకాలకు స్వీకర్త కావడం కూడా అంతే నేరం. సరే – ఫంక్షన్ ఏర్పాటు చేయి. ప్రెస్ వాళ్లని పిలు. పబ్లిసిటీ కి నువ్విచ్చే ప్రాముఖ్యం బట్టే నీ పుస్తకానికి విలువ వచ్చేది..."

నాకు మాటలు రావడంలేదు. అవును, నామాటలుకూడా ఆయనే మాట్లాడుతున్నారు. ఆయన హృదాయాన్నే, ఆలోచనల్నే నావిగా కాపీ చేసుకోవుంటున్నారు! ఆశ్చర్యం, భయం, అవమానం లాంటి నవరసాల మధ్య నేను బందీనయ్యాను! అవుతున్నాను!!

"అన్నట్టు – నువ్వు చిన్నవాడివి. ఈ ఆవిష్కరణ మహోత్సవానికి అంకితం కార్యక్రమానికి కొన్ని ఆచారాలు వీడ్పాయి. నీ పుస్తకం అంకితం తీసుకునే నేను–నీకు అల్లుణ్ణవుతాను. నువ్వు పువ్వు తాంబూలంతో, పుస్తకాన్ని కలిపి నాకిస్తే మామగారిగా నీకు నేను మళ్ళూ మాన్యాలూ యివ్వాలి. ఇది విధిగా చేయాలి. లేకపోతే సభామర్యాద అనిపించుకోదు. అందుకని

## మీకు తెలుసా ?

*ఆస్ట్రియాకు చెందిన మోహను హర్లింగర్ అను వ్యక్తి చేతుల మీద నడుస్తూ 55 రోజులలో 871 మైళ్ళు ప్రయాణం చేశాడు.*



ఓ రెండువేలు సభాముఖంగా యిస్తాను, సరేనా" అన్నారు.

"ఎందుకులెండి సారదబ్బు.. మేం ఏదో సరదాగా చేస్తున్న.." ఆయన నన్ను అడ్డుకున్నారు. "ఈ ఏడాది చివర్న లండన్‌లో తెలుగురచయితల సమావేశం జరగొచ్చు. నన్ను కన్వీనరుగా వుండమని ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. ఇప్పుడే చెప్తున్నాను. జనవరిలోనువ్వేవన్లా పెట్టుకోకు. నన్ను అక్టోబరులో ఓసారి వచ్చి కలు. నీలాంటి వాళ్లు తెలుగు కథకు నీరాజనాలర్పించవల్సివుందక్కడ" అంటూ పుస్తక ఆవిష్కరణకు నేను పిలవాలనుకుంటూన్న వ్యక్తులపేర్లని చూసి పెదవి విరిచి, వారితో తనకు సన్నిహిత సంబంధాలు లేవని చెప్పి, ఆ స్థానంలో తనకు నచ్చిన మరో రెండు పేర్లు జేర్చారు. వారిద్దరూ ప్రస్తుతం ప్రభుత్వ అండదండలతో పైకి ఎగబాకిన నిన్నటి కాదు – మొన్నటి రచయితలూ!

ఇంతలో వినయమూర్తిగారి భార్య లోపలినుంచి – అల్లం, కొత్తిమీర, పచ్చిమిరపకాయముక్కలూ కలిపిన మజ్జిగ తెచ్చి యిచ్చింది.

ఆవిడ నన్ను గుర్తుపట్టారు. "నీ పుస్తకం కూడా వీరికేనా నాయనా అంకితం యిస్తున్నది అని" ఆపైన కూర్చుని "మీ గురువుగారికి నేనొక్కత్తినీ సరిపోలేదు. నెలకిద్దరు కావ్యకన్యల చొప్పున తెచ్చి ఇల్లంతా నింపుతున్నారు. చూడు" అంది, చిన్నగా నవ్వుతూ..

తప్పదుకదే – కుర్రవాళ్లు అడుగుతూంటే ఎలాకాదంటాం.. పైగా శిష్యుడాయే!"

"నన్ను వదిలిపెట్టమన్నా వీరికే అభ్యంతరం వుండదు. ఈసభలూ, సన్మానాలూ, అంకితాలూ వుంటే చాలు.."

"అవునోయ్.. సరిగ్గా మొన్నే సెంట్రల్ లైబ్రెరీ లో స్వామిలేడు, అతగాడు నీకు తెలుసు – తన కవితా సంకలనాన్ని అంకితం యిచ్చాడు... అని భార్య వైపు చూసి "ఏమే వచ్చేనెల ఆ అమ్మడు ఎవరూ, పి.హెచ్.డి చేస్తోంది, తన మొదటి నవల స్వీకరించాలని ఒకటే గొడవపెడ్తోంది."

వినయమూర్తి గారు చెబుతున్నారు. నేను వింటున్నాను – కాదు వినవల్సి వస్తోంది!!

* * *

ఇంటివైపు బయలుదేరాను. తలతిరుగుతోన్నట్టు అన్పిస్తే మంచి టీ ఒకటి తాగాను. జరిగిన విషయాలు స్నేహితులకు ఫోన్ చేసి చెప్పాను వాళ్లు ఫోన్‌లోనే తమ సానుభూతిని దీర్ఘ నిట్టూర్పులతో అందజేశారు. అయినా వినయమూర్తిగారు నా వెనకే వస్తున్నట్టుగా వుంది. ఆయన తన మాటలు పెట్టెలో పెట్టి తాళం వేసి నాచేతికి యివ్వడమే కాకుండా, నాకు తెలియకుండానే తనమాటల తాలూకు నకళ్లను నా మెదడులోకి జొప్పించి పారేశాడన్పించింది!


ఇంట్లో అడుగుపెట్టాను. అరుణ పడగ్గదిలోంచి వచ్చింది. చేతిలో బట్టలు వున్నాయి.

"చూడండి, బాబిగాడు సంపూర్ణ ఏం చేశారో – ఇది మీకు లాల్చి కోసం తెచ్చిన ఖద్దరుబట్ట. ఇదిగో నాకి వెంకటగిరి చీర. ఖరీదుని ఇన్‌స్టాల్ మెంట్స్‌లో తీర్చవచ్చని సలహా యిస్తున్నారు."

వారం పదిరోజుల్లో జరగబోయే పుస్తక ఆవిష్కరణ సభ తాలూకు హడావిడి అరుణ కళ్లల్లో ఛాయామాత్రంగానూ, యింట్లో అడుగడుగునా కన్పిస్తూనే వుంది. ప్రెస్ నుంచి తీసుకు వచ్చిన పుస్తకం

## మీకు తెలుసా ?

క్యూబాలోని ఒక మేలు రకము ఆవు రోజుకు ఒకంటికి 106 లీటర్ల పాలు ఇచ్చి ప్రపంచ రికార్డు స్థాపించింది.



రెండో పేజీలో 'ఈ పుస్తకం నా శ్రీమతి - అరుణకు అంకితం' అనేచోట ఆగి బాలిగాడు అన్నాడు.

"నాన్నగారూ, అమ్మకు యిలా పొడి మాటలతో పుస్తకం అంకితం యివ్వడం బాగోలేదు.. ఇది ఇంగ్లీషు వాడి పద్ధతి."

'అవును అన్నయ్యా, వదిన మీద మీరు కనీసం ఒకటి రెండు సీసపద్యాలు వ్రాసి -కింద ఈ మాటలు వుంచండి.." అంది సంపూర్ణ.

మామూలుగా అయితే వాళ్ల హాస్య చతురతకు నేను నవ్వేవాణ్ణే!!

భోజనాలు అయి - నేను పడగ్గదిలోకి వెళ్ళిన తర్వాత కొంత ఆలస్యంగా అరుణ వచ్చింది. అంతకు ముందే గుర్తు పెట్టుకున్న దానిలా పుస్తకం తెరిచి " చూడండి, పేజీకి కనీసం రెండు తప్పులైనా అచ్చుగుద్దాలని మీ ప్రెస్ వాళ్ళు కంకణం కట్టుకున్నట్టు కనబడుతోంది. పూల దారులు అనివుంటే పూలుదారాలు అని కొట్టాడు. కనీ కన్పించని పూలదారులని' రచయిత అంటే- కంపోజిటర్ కనీకన్పించని పూలుదారాలు అనే కొత్త ప్రయోగం "నవ్వుతోంది.

"అరుణా..."

"ఏమిటట.."

"నీ సంతోషానికి చిన్న అంతరాయం.."

అరుణ నావైపు చూసి "కథ" అంది.

"కాదు" అంటూ జరిగింది చెప్పాను. చెబుతూ అరుణని చూస్తూనే వున్నాను. అరుణ ఏమీకాలేదు. కాని నన్ను కొత్తగా చూస్తోన్నట్టు మొహం పెట్టింది. "ఇంతేకదా.. అంకితం యిస్తేనే మీ పుస్తకాలు నావి అవుతాయి, లేకపోతే కావా.. భలేవారండీ! ఆ పుస్తకాలూ అందులో అక్షరాలు ఎక్కడకు వెళ్లినా వాటి జన్మస్థానం యిక్కడే.." అంది నన్ను నవ్విస్తూ, గుండెలమీద నుంచి వీపువైపుకు చేతిని పోనిస్తూ.

"నువ్వు కథలు వ్రాయవచ్చు.."

"అలాగే వ్రాస్తాను.."

'అదిసరే. పిల్లలకి విషయాలన్నీ చెప్పకు .. అలాఅలా ఈ మాటలు బయటకు వెడతాయి.

అలా అన్నా నాకు ఇంకా వెలితిగానే వుంది! నాకు నచ్చని పని నేను చేస్తోన్నట్టు - నా ప్రమేయమే లేకుండా ఏదో ఘోరం జరగబోతోన్నట్టూ ఆలోచన్లు వుడుతూంటే - తాత్కాలిక వుపశమనంగా కళ్లు మూసుకున్నాను.

ఆ సాయంకాలమే పుస్తకావిష్కరణ మహోత్సవం! కథా సంపుటి సర్వాంగ సుందరంగా తయారయ్యింది! మావాళ్లంతా ఆడిటోరియమ్‌లో సభకు కావల్సిన ఏర్పాట్లు చూస్తున్నారు. కాలునిలవక నేను అటు వెళ్ళాను.

"మిత్రమా.. సాయంకాలం వరకూ నువ్వు కొత్త పెళ్ళికూతిరిలా ఎవరికంటా పడకూడదు. మర్చేపోయాం. మేం పిల్చిన వెంటనే వేదికమీదకు నువ్వు, నీ శ్రీమతి గారితో కలిసి రావల్సి వుంటుంది. పుస్తకం అంకితం యివ్వకపోయినా - బెటర్ ఆఫ్‌కి పక్కన చోటు యివ్వడం ధర్మం" అంటూ హెచ్చరించారు.

సాయంత్రం ఆరు గంటలయ్యింది. స్నేహితులు వస్తున్నారు. శుభాకాంక్షలు చెబుతున్నారు. ఇంతలో వినయమూర్తిగారు మిగిలిన అతిథులూ వచ్చారు. అందరం ముందు వరుసలో కూర్చున్నాం.

"హాలంతా బాగానే చేశారే! లిటరరీ మీటింగ్‌కి యింత మంది జనమా? వీళ్ళందరూ నీభక్తులేనా? అంటూ జోక్ చేశారు.


సభ పదినిముషాల్లో ప్రారంభమవుతుందని పదోసారి నిర్వాహకులు హెచ్చరిక చేస్తున్నారు! హాల్లో మాటలు..నవ్వులు.. ఎవరి ధోరణిలో వాళ్లువున్నారు.


ఇంతలో వినయమూర్తిగారు నా చెవిదగ్గర తన నోరు పెట్టి , "చూడు, సడెన్‌గా పెద్ద యిబ్బందిలో వడ్డాను. మాకుర్రవాడు ఎమ్‌సెట్ తప్పాడుగా. డొనేషన్ కట్టి ఇంజనీరింగ్‌లో జేర్పించవలసి వస్తోంది. పదివేల వరకూ ఖర్చు అవుతుంది. నీకు స్టేజిమీద నేను రెండువేలు కేష్ యిస్తానను కో.. కానీ అది తిరిగి నాకు యివ్వాలోయ్.. ఓ నెల తర్వాత నీకు మళ్లీ సర్దుతాను" అన్నారు, నెమ్మదిగా.

"ఫరావాలేదండి..అసలు డబ్బు ఇవ్వనవసరం లేనేలేదు.."

"నీ గురించి కాదు.. నా మర్యాదకోసం యివ్వాలి.. ఆ మర్చే పోయాను, చెప్పడం.లండన్‌లో జరిగే తెలుగు కథా సమ్మేళనం ఓ కాలిక్కి రాబోతోంది.. నీ పేరు కూడా.."

అంతే! చటుక్కున కరెంట్ పోయింది! జనం రకరకాలుగా ఆ సంఘటనకి స్పందిస్తున్నారు. ఇంతలో కొవ్వొత్తులు వెలిగాయి. నిర్వాహకులు తెల్లమొహాలు వేసుకుని చీకటి దెయ్యాల్లా తిరుగుతూ పని చేయని మైకు ముందు నుంచుని క్షమాపణలు చెబుతున్నారు. అరగంట గడిచింది! రామగుండం పవర్





తేలిగ్గా రాయచ్చు. అయినా నీకు టైము వుంటుందా" అన్నాను.

"టైము వుండటం ఏమిటి సార్... ఎల్లాగో ఎడ్జస్టు చేసుకోవాలి..." చెప్పాడతను మూకుడులోని మిర్చి బజ్జీలను కదుపుతూ.

"ముందు పూర్వపు రచయితల రచనల్లు చదువు అదే దారి చూపుతుంది. నేటి రచనల్లో వేగం వుంది."

మిర్చీవాలా చెప్పాడు "ఇప్పుడు అవన్నీ చదివేందుకు టైము, ఓపిక లేదు. ఏ అనుభవం లేకుండా కథలు రాయడం కుదరదా...నేటి

రచయితలు, రచయిత్రులు యిలాగే చేస్తున్నారా"

ఏం చెప్పాలో తోచలేదు నాకు. ఎవరిష్టం వారిది. నేనే మాత్రం నాటి నేటి రచనలు చదవనని కాదు. మంచి రచనలు చేసేందుకు నాటి రచనలు పునాదిగా సహకరిస్తాయని నా నమ్మకం. వాటిల్లో నేను అనుభూతి తృప్తి, అనిర్వచనీయమైనదేదో పొందుతుంటాను." గర్వంగా చెప్పాను.

మర్నాడు తను రాసిన కవితలు, వ్యాసాలు, కొన్ని నాకు చూపాడు. వాటిని చదివి ఎంతో సంతోషించాను. ఓ అనుభవజ్ఞుడైన రచయిత, చేయి తిరిగిన రచయితకు ఏమాత్రం తీసిపోని విధంగా వున్నాయి అతను రాసిన కవితలు. ఇక వ్యాసాలు కూడా ఏమాత్రం తీసిపోనట్టుగా వున్నాయి.

"సార్... మీకు శిష్యరికం చేసి కథలు రాయాలని అనుకుంటున్నాను. మీరు రాసిన కథలు యివ్వండి.. చదివి నేర్చుకుంటాను. మీరు రాసే కథలకు ఫెయిరు కాపీ చేసిపెడ్తాను." అన్నాడు మిర్చివాలా.

ఆ మర్నాడు నేను వేయించిన కథల సంపుటి కాపీని మిర్చీవాలాకు యిచ్చాను. పుస్తకం మీదున్న ధర చూసి పదిహేను రూపాయలు యివ్వబోయాడు.

"భలేవాడివోయ్.. ఈ పుస్తకాన్ని నీకు ఉచితంగా యిస్తున్నాను." అన్నాను.

"అదేమిటి సార్.. ఈ రోజుల్లో యిలా కథాసంపుటాలు వేయించుకోటం, రచనలు చేయటం వ్యాపారం అని విన్నాను. ఏం చేసినా డబ్బు కోసమేగా..... మీరెందుకు వద్దంటున్నారు." అని అడిగాడు.

"కావచ్చు..కాని నేను సరదాగా కథలు రాయటం ఆరంభించాను. నేను కథల కార్ఖానా ప్రారంభించలేదు. కథలు రాసి సంపాదించాలన్న ఆరాటం, ఆశలేవు." అన్నాను. ఆ క్షణంలో ఆఫీసులోని కొందరు రచయతలు గుర్తుకొచ్చారు. ఓ మహా రచయత



అయిదువేలు ఖర్చుపెట్టి, కథాసంపుటాన్ని వేయించుకుని ప్రముఖ సినిమా రచయతను ఆహ్వానించి, సన్మానం చేయించుకుని, మరో పెద్ద రాజకీయ నాయకుడి సమక్షంలో ఆవిష్కరింప చేసాడు. అయితే స్నేహితులకు, తోటి రచయతలకు ఒక్క కాపీ కూడా యివ్వలేదు. కావాలంటేసగం ధరకు కొనుక్కోమని నిర్మొహమాటంగా చెప్పాడు. ఆ తరువాత ఓ పబ్లిషరుకు గుత్తగా అమ్ముకున్నాడు. అదృష్టం కలిసొస్తే నడిచొచ్చే కొడుకు పుడ్తాడట. ఓ ప్రముఖ వార పత్రిక

నిర్వహించిన కథలపోటీలో ప్రథమ బహుమతి వచ్చింది. వెంటనే టి.వి. సీరియల్ ప్రసారం అయింది. రెండుమూడు సినిమా అవకాశాలు వచ్చాయి. దానితో ఎవరినీ లెక్కచేయడం మానేసాడు.

"మీలాగే అందరూ నిజాయితీగా, చిత్తశుద్ధితో వుంటే ఈ దేశం ఎంతో బాగుపడుతుంది కదూ..మీకభ్యంతరం లేకపోతే మీ యింటికి రావచ్చా.." అని అడిగాడు మిర్చివాలా.

"తప్పకుండా రావయ్యా..ఇందులో పోయేది ఏమిటి.. నాకు తోచిన సలహాలు చెప్తాను. ఆ తరువాత నీ యిష్టం.."అని మాత్రం అన్నాను. అంతకంటే ఏం చెప్పాలో తోచలేదు.

ఈ విధంగా మా పరిచయం పెరగసాగింది.

ఓసారి–


నేను పది రోజులు సెలవుపెట్టి వూరుకెళ్ళాను. ఆ విషయమే మిర్చివాలాతో చెప్పాను. అప్పుడు అతని ముఖంలో విచారం కనిపించింది. "పది రోజుల్లో వచ్చేస్తాను. మళ్ళీ మనం కొత్త సంవత్సరంలోనే కలుసుకుంటాము. అడ్వాన్సుగా నీకు శుభాకాంక్షలు తెలుపుతున్నాను.అయితే కొన్ని రోజులు నా మూలంగా ఆదాయం వుండదు..సారీ" అన్నాను.

"పరవాలేదు సార్. మీ పనులు నా కోసం మానుకోలేరుకదా...క్షేమంగా వెళ్ళిరండి. కొత్త సంవత్సరంలో నేను మీ ఆశీస్సులతో కథావ్యాసంగానికి దిగుతున్నాను." అన్నాడతను.

నేను వూరికెళ్ళిపోయాను.

* * *

ఇంటికి రాగానే శ్రీమతి నాకు నాకొచ్చిన గ్రీటింగ్సు చూపించింది. ఏటా నేను ఏభై రూపాయలదాకా గ్రీటింగ్సు నిమిత్తం ఖర్చుచేస్తాను. అలాగే నాకు స్నేహితులు, చుట్టాలు నుంచి వస్తుంటాయి. విచ్చి గ్రీటింగ్సు అన్నీ చదివాను. అందులో ఓ గ్రీటింగు చదివి ఆశ్చర్యపోయాను.





"తేజమైన మీ మనసుకి
ఉత్తేజమైన మీ భావానికి
కాంతివంతమయిన సంక్రాంతి
శుభాకాంక్షలు".
"రాధ"

రాధ! ఎవరా రాధ! ఎంత ఆలోచించినా అర్థంకాలేదు. ఏవో సందేహాలు, అనుమానాలు... నా చుట్టాల్లో 'రాధ' పేరుగలవాళ్ళెవరూ లేరు. మరి ఎవరైవుంటారు.... పోనీ ఆఫీసులో నా కథలు చదివి, నా గురించి తెలిసినవారు ఎవరైనా వున్నారా అంటే, ఎవరూ లేరు. ఈ శుభాకాంక్షల చాటున ఎంతో అర్థవంతమైన భావం వుంది. కవరు మీద వుండే పోస్టలు ముద్ర చూసాను. కాని ముద్రలోని అక్షరాలు అలుక్కుపోయినట్లుగా వుండి అర్థంకాలేదు. నాలో ఆత్రం, అనుమానం, భయం, ఆందోళన పోటీ పడుతున్నాయి. నా కథలు చదివినవారు, నా గురించి తెలిసినవారు యీ శుభాకాంక్షలు పంపించేరేమో అనుకోటానికి కూడా వీలులేదు. నా కథలమీద ఎవరూయింత వరకూ ఆఫీసుకుగాని యింటికిగాని ఉత్తరాల ద్వారా అభిప్రాయాలు రాయలేదు. కేవలం పత్రికల్లో చదవటమే!

ఇప్పుడు యీ రాధ ఎవరు! ఎలా తెలుసుకోవాలి! తెలుసుకుని ఏం చేయాలి! అనే ప్రశ్నలు నాలో తలెత్తాయి. నాలో టెన్షను పెరిగింది.

ఆఫీసు నిబంధనల ప్రకారం అటెండెన్సు రిజిస్టరులో ఇంటి చిరునామా వ్రాయాలి. నేను కథలు రాస్తానని ఆఫీసులో చాలా మందికి తెలుసు. వారిలో అమ్మాయిలే ఎక్కువమంది. నేను ప్రేమ కథలు ఎక్కువగా రాస్తానని వారికి తెలుసు. ఎప్పుడూ ఆ కథల గురించి ప్రస్తావించడం నాకు అనుభవమే. ఇది తెలిసి చాలామంది నన్ను అంటుంటారు "ఏకేమయ్యా... నువ్వు గోపాలకృష్ణుడివి...గోపికలు నీ చుట్టూ తిరుగుతున్నారు. ఇంతకీ మీ బృందావనం ఎక్కడుంది" అని.

గ్రీటింగ్సు ఎన్నిసార్లు చదివానో...
తేజం..మనస్సు..ఉత్తేజం..భావం..
కాంతివంతం.. అంటూ గొప్పగా శుభాకాంక్షలు తెలిపిన ఈ "రాధ" ఎవరో!

అన్నట్టు మిర్చివాలా దగ్గరుకెళ్ళి కడుపునిండా అతని టిఫిను తినాలి.. మిర్చిబజ్జీ, ఎగ్ బోండా, పునుకులు... ఊహిస్తుంటేనే నోరూరుతోంది... ఎప్పుడు లంచ్ టైము అవుతుందో మరి....

లంచ్ టైమకు ముందే బయలుదేరాను.



మిర్చివాలా వుండే కాలేజీ వైపు నడిచాను.

కాని ఆ చెట్టు కింద మిర్చిబండి, మిర్చివాలా కనిపించలేదు. అయిదారుగురు విద్యార్థులు మాట్లాడుకుంటున్నారు.

"ఈ రోజు మిర్చివాలా రాలేదా..." అని అడిగాను వారిని.

"మిర్చివాలా మీకెలా తెలుసు...మీకేం కావాలి" అని ప్రశ్నించారు.

"నేను అతని కస్టమరుని.. పది రోజులయింది అతని టిఫిను తిని" అన్నాను ఆత్రంగా.

"అయితే మీకు తెలీదన్నమాట... రెండు రోజుల క్రితం మిర్చిబండిని ఓ ఆటో వచ్చి గుద్దేసింది. మిర్చివాలాకు మూకుడులో కాగుతున్న నూనె వంటి మీదపడి వళ్ళు కాలింది. ప్రస్తుతం ఆసుపత్రిలో వున్నాడు." అంటూ ఆసుపత్రి, వార్డు, బెడ్ వివరాలు చెప్పాడు ఓ విద్యార్థి.

"పాపం, స్నేహితులకు, బంధువులకీ గ్రీటింగ్సు కూడా పంపించాడు. చూడండి సార్... ఎంత చక్కటి భాషలో అక్షరాలు పేర్చాడో... అతనిలా సాహితీ తరంగాలు ఉప్పొంగటం లేదు... ఇదిగో చదవండి" అంటూ మరో విద్యార్థి గ్రీటింగు కార్డు తీసిచ్చాడు.

గ్రీటింగ్సు చదివి ఆశ్చర్యపోయాను.

నాకు వచ్చిన గ్రీటింగ్సు కూడా అలాగే వున్నాయి.

తేజం..మనస్సు...భావం...కాంతిమంతం... అంటూ నానోటివెంట అప్రయత్నంగా వచ్చేసాయి.

"మరి "రాధ" అని రాసుకున్నాడే" అని అడిగాను వారిని.

"అతని పేరు రాధాకృష్ణ ఎప్పటికీ ఆడపిల్లలు కలగకపోతే, మిర్చివాలా తల్లిదండ్రులు 'రాధ' అని పిలుచుకుని మురిసిపోయేవారుట... ఆ పిలుపు కొన్నాళ్ళకు నిజమయింది. అతనికి ఓ చెల్లెలు పుట్టింది. ఆమె పేరు 'రాధ'. అయితే రాధాకృష్ణని యింట్లో 'రాధ' అని యిప్పటికీ పిలుస్తారుట...చాలా చమత్కారంగా, సరదాగా వుంటాడతను. ఈ స్టార్ హోటల్సుకెళ్ళి రూపాయలు తగలేసి రుచీపచీలేని టిఫిను తినేకంటే, రెండు రూపాయలతో కడుపునిండా టిఫిను తినచ్చు. ఎప్పటికి కోలుకుంటాడో... అంతవరకూ అతని కుటుంబానికి ఆదాయంవుండదు. మా కాలేజీ నుంచి అయిదువందలు విరాళంగా యిచ్చాము..." విద్యార్థుల గొంతులు పలుకుతున్నాయి.

నేనెంత తెలివి తక్కువగా ప్రవర్తించాను. ఇన్నాళ్ళ స్నేహంలో మిర్చివాలా పేరు తెలుసుకోలేదు స్నేహానికి మారు పేరుగా గుర్తుంచుకోవలసిన పేరు రాధాకృష్ణ!

గ్రీటింగ్సులోని భావాన్ని గుర్తు చేసుకుంటూ, అక్షరాలని మననం చేసుకుంటూ రాధాకృష్ణని చూసేందుకు ఆసుపత్రి వైపు బయలుదేరాయి నా కాళ్ళు..

* * *

**మీకు తెలుసా ?**

*ఆస్ట్రేలియాలో క్వీన్‌లాండ్‌లో ఉన్న ఒక ఆడ తాబేలు ప్రపంచమంతటిలో ఎక్కువ వయస్సు గల ప్రాణి దాని వయస్సు 1982 నాటికి 134 సం॥లు.*